ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## అంతర్జాతీయ ఆహార భద్రత కోసం భారత్ పరిష్కార మార్గాలు
32వ వ్యవసాయ ఆర్థికవేత్తల అంతర్జాతీయ సదస్సును ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

2లో..

సంపుటి: 2 | సంచిక: 115 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 4 ఆగస్ట్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



## మూడు నెలల్లోగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి
### నిబంధనలకు లోబడి దరఖాస్తుల క్రమబద్ధీకరణ
నాలుగేళ్లేగా దరఖాస్తుదారులు ఎదురుచూపులు
కలెక్టర్లను ఆదేశించిన రెవెన్యూమంత్రి పొంగులేటి

జయశంకర్ భూపాలపల్లి,ఆగస్ట్ 3 (ప్రభాత ఉదయం) :తెలంగాణ రాష్ట్రంలో నాలుగేళ్లుగా పెండిరగ్‌లో ఉన్న లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) పక్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. శనివారం భూపాలపల్లి పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అక్కడి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిబంధనలకు లోబడి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించాలని సూచించిన మంత్రి.. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తీసుకుంది. అప్పట్లో 25.70లక్షలు రాగా అందులో హెచ్ఎండీఏ పరిధిలో 3.58లక్షలు, జీహెచ్ఎంసీ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల్లో 6లక్షలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో 1.35లక్షలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దరఖాస్తుదారులు నాలుగేళ్లేగా ఎదురు చూస్తున్నారని, వీటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. నిబంధనలను దృష్టిలో ఉంచుకుని భూముల క్రమబద్ధీకరణలో అక్రమాలకు తావులేకుండా ఎల్ఆర్ఎస్ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్న మంత్రి.. దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్షలాది కుటుంబాలకు లబ్ది చేకూర్చే ఎల్ఆర్ఎస్‌ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఈ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం విరీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా

..మిగతా 2లో

## పేదల సంక్షేమం లక్ష్యంగా
# కాంగ్రెస్ పాలన



రైతులను రాజులను చేయాలన్నదే సంకల్పం
రుణమాఫీ, రైతుభరోసాతో వారికి అండగా నిలిచాం
ఇందిరమ్మ ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం
కాంగ్రెస్ పాలనను చూసి తట్టుకోలేక పోతున్న బీఆర్ఎస్
కాళేశ్వరం కుంగినా కించిత్ పశ్చాత్తాపం లేని నేతలు
భూపాలపల్లి జిల్లాలో ఎకరాకు కూడా నీరివ్వని నేతలు
భూపాలపల్లి జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్‌కు మంత్రుల శంకుస్థాపన

జయశంకర్ భూపాలపల్లి, ఆగస్ట్ 3 (ప్రభాత ఉదయం): పేదోడి ఆలోచనకు అనుగుణంగా గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల దీవెనలతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు రెండు కళ్లు, జోడెడ్ల లాగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటకు ఇన్స్‌రెన్సు, విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ రైతులను రాజులుగా చేస్తున్నామని వెల్లడిరచారు. శనివారం నాడు భూపాలపల్లి జిల్లాలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. వనమహెూత్సవం కార్యక్రమంలో మంత్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి విరీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు కోరిన విధంగా భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ నెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని ఇదిగో అదిగో అని మాయ మాటలు చెప్పి పదేళ్లలో కేవలం 1.50 లక్షల ఇళ్లను మాత్రమే కట్టిందని.. కానీ తమ ప్రభుత్వం మొదటి విడతలోనే 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తుందని అన్నారు. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణ పేరు ఎత్తలేదని, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి వల్లే బీఆర్ఎస్ కొంప మునిగిందన్నారు. ధరణితో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డా.. ఇంకా బీఆర్ఎస్ నేతలకు సిగ్గు రాలేదని విమర్శించారు. అసెంబ్లీలో నిస్సిగ్గుగా ఇంకా ధరణిని సమర్ధించు కుంటున్నారని విమర్శించారు. రైతును రాజు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగుచేసే వారి వివరాలు సేకరించాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. త్వరలోనే సాగుచేసే అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. రానున్న నెల రోజుల్లో 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇచ్చిన

..మిగతా 2లో

## 317 జీవోపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ



హైదరాబాద్, ఆగస్ట్ 3 (ప్రభాత ఉదయం): 317 జీవోపై కేబినెట్ సబ్ కమిటీ సచివాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన సమావేశమైంది. కమిటీ సభ్యుడు, మంత్రి శ్రీధర్‌బాబు సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో 317 జీవోపై స్థానికతకు సంబంధించి రెండు రకాల ప్రతిపాదనలను సాధారణ పరిపాలన శాఖ కేబినెట్ సబ్ కమిటీ ముందు ప్రతిపాదించింది. ఈ అంశాలను సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి, రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌తో సంప్రదించి తుది నివేదికను సబ్ కమిటీకి సమర్పించాలని ఆదేశించింది. అలాగే, జీవో46కు సంబంధించిన అంశాలపై న్యాయ నిపుణులతో చర్చించింది. సబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి మహేశ్ దత్ ఎక్కా, రిటైర్డ్ ఐఏఎస్‌లు శివశంకర్, బుసాని వెంకటేశ్వరరావు, సబ్ కమిటీ కన్సల్టెంట్, జాయింట్ సెక్రటరీ సర్వీసెస్ జి సునీత దేవి, సహాయ కార్యదర్శి మల్లికార్జున్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## దళితబంధు దారి మళ్లితే
# చర్యలు
### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హెచ్చరిక

ఖమ్మం, ఆగస్ట్ 3 (ప్రభాత ఉదయం): దళితబంధు దారి మళ్లితే ఊరుకునేది లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరించారు. చింతకానిలో దళిత బంధు అమలుపై డిప్యూటీ సీఎం సవిరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. దుర్వినియోగంలో లబ్ధిదారుని పాత్ర ఎంతో స్పెషల్ ఆఫీసర్లది కూడా అంతేనన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన వారికి రెండో విడుత నిధులు విడుదల చేస్తామని

..మిగతా 2లో

## అసెంబ్లీలో బీఆర్ఎస్ గొంతు నొక్కారు




చర్చలకు అవకాశం లేకుండా చేశారు
కెసిఆర్‌ను తిట్టేందుకు సభను నడిపారు
మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు

హైదరాబాద్, ఆగస్ట్ 3 (ప్రభాత ఉదయం): అసెంబ్లీలో బీర్ఎస్ గొంతు నొక్కారని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్‌ను తిట్టుడు.. గత ప్రభుత్వంపై ఆరోపణలతోనే సభ నడిరచిందని అన్నారు. అసెంబ్లీని కౌరవ సభలా నడిపించారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. కళ్లున్న కబోధి రేవంత్ రెడ్డి అని విమర్శించారు.జీరో అవర్ మొత్తం ఎత్తివేశారని, ప్రశ్నోత్తరాలు లేకుండా చేశారని విమర్శించారు. అసెంబ్లీ విరీడియా పాయింట్ వద్ద శనివారం ఆయన విరీడియాతో మాట్లాడారు. సభలో చర్చలకు అవకాశం ఇవ్వలేదని.. ప్రజా సమస్యలపై మాట్లాడదామంటే మైకులు కట్టేశారని.. ఇదేంటని అడిగితే మార్షల్స్‌తో బయటకు తరలించారని మండిపడ్డారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను తిట్టడానికే అసెంబ్లీని వినియోగించు కున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. ఏడు నెలల్లోనే రేవంత్ రెడ్డి వికృతరూపం బయటపడిందని

..మిగతా 2లో

## కేదార్‌నాథ్ యాత్ర నిలిపివేత



### విరిగిపడుతున్న కొండచరియలు
### చిక్కుకుపోయిన 16 వందల మంది యాత్రికులు

కేదార్‌నాథ్, ఆగస్ట్ 3 (ప్రభాత ఉదయం): కేదార్‌నాథ్‌లో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ క్రమంలో యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు అధికారులు. ఇప్పటికే కొండచరియలు విరిగిపడి 18 మంది గల్లంతయ్యారు. 16 వందల మంది యాత్రికులు కేదార్‌నాథ్‌లో చిక్కుకున్నారు. పలువురు తెలుగు రాష్ట్రాల యాత్రికులు కూడా కేదార్‌నాథ్ వద్ద వరదల్లో చిక్కుకున్నట్లు సమాచారం. క్లౌడ్ బరస్ట్, భారీ వర్షాల కారణంగా నడక మార్గం దెబ్బతిన్నది. గౌరీకుండ్ - కేదార్‌నాథ్ మధ్య 13 చోట్ల మార్గం విధ్వంసమైంది. గౌరీకుండ్-%కేదార్‌నాథ్ దారిలో పలువురు భక్తులు చిక్కుకుపోయారు. ఆహారం, నీరు అందక వారు ఇబ్బందులు

..మిగతా 2లో




## తెలంగాణలో పలువురు
# ఐఎఎస్‌ల బదిలీ
### ఎస్సీ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా టికె శ్రీదేవి

హైదరాబాద్, ఆగస్ట్ 3 (ప్రభాత ఉదయం): తెలంగాణలో మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వికాస్ రాజ్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను రవాణా, హౌసింగ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. స్మార్ట్ గవర్నెన్స్‌తోపాటు కేంద్రంతో కోఆర్డినేషన్ బాధ్యత ఇచ్చారు. కమర్షియల్ ట్యాక్స్ శాఖ కవిరీషనర్‌గా ఉన్న శ్రీదేవిని షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా బదిలీ చేసింది. సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి వాణిజ్య శాఖకు సంబంధించి అదనపు బాధ్యతలు అప్పగించారు. రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జాయింట్ సెక్రటరీగా హరీష్‌ను నియమించింది. ప్రస్తుతం ఈయన ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ సెక్రటరీగా ఉన్నారు. ఉదయ్ కుమార్‌ను మార్కెటింగ్ శాఖకు మార్చారు. ప్రియాంకను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,

..మిగతా 2లో

## పేదల సంక్షేమం లక్ష్యంగా

# కాంగ్రెస్ పాలన



మొదటి పేజీ తరువాయి...

మాట ప్రకారం ప్రతి ఒక్క పథకాన్ని విరీ గుమ్మానికి చేరుస్తామని చెప్పారు. భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ రావడం సంతోషకరమని మంత్రి సీతక్క తెలిపారు. ఉద్యోగాల వేటలో చాలా మంది ప్రజలు ఉపాధి కోసం పట్టణాలకు వెళ్తున్నారని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మారుమూల ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. వీటి వల్ల భూపాలపల్లి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడిరచారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమాతను తెచ్చి విజయవంతంగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ తెచ్చామని చెప్పారు. స్కిల్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్‌డ్డి నాయకత్వంలో ఓకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనను చూడలేకే బీఆర్ఎస్ నేతలు ధర్నాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుండే బీఆర్ఎస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. రుణమాఫీ చేస్తుంటే కూడా జీర్ణించుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బద్నాం చేయడమే లక్ష్యం గా పెట్టుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు 7 లక్షల కోట్లు అప్పులు చేసి బయటపడ్డారని తెలిపారు. 10 ఏళ్లలో ఉద్యోగాలు ఇవ్వనీ బీఆర్ఎస్ ఇప్పుడు కొలువు కోసం కొట్లాడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన నాయకులే ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరమన్నారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ధరణి వల్ల సామాన్యులు, పేద రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణిని భూమాతగా మారుస్తామంటే అడ్డుతగులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా ప్రజలకు ఈరోజు చాలా శుభపరిణామం అని అన్నారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారుల నిర్మాణానికి 97 కోట్లు మంజూరు చేశామన్నారు..త్వరలోనే ములుగులో స్థల సేకరణ చేసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగాలు కూడా పల్లెలలో ఎలా క్రియేట్ చెయ్యాగలమో మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో చేస్తామన్నారు. ప్రభుత్వ బాధ్యతలు విస్మరించకుండా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. భూపాలపల్లి జిల్లాలో నీటి వనరులు, ఖనిజ సంపద ఉందని చెప్పారు. అశాస్త్రీయ బద్ధంగా మేడిగడ్డ బ్యారేజి కడితే కుంగిపోవడం ప్రజలంతా చూశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదో కుట్ర చేసిందని బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సరికాదని చెప్పారు. అధికారు లను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం ప్రభుత్వం ముందుకు సాగుతుందని వివరించారు.అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేస్తామంటే ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని మండిపడ్డారు. ఈ రోజు కోటి మందిని స్వశక్తి మహిళా గ్రూపు సభ్యులుగా చేర్చి మహిళలను లక్షాధికారులు చేయడానికి ప్రణాళికలు రూపొందిం చామని అన్నారు. ఎమ్మెల్యేలు ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో కష్టపడ్డారని అన్నారు. 200 పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మొట్టమొదటి పరిశ్రమకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఐటీ రంగ ఉద్యోగులు కూడా జిల్లాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు కావాలని కోరుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాళేశ్వరం నిర్మించి భూపాలపల్లికి ఎకరాకు కూడ ఆనీరందించలేక పోయారని అన్నారు. ఈ జిల్లాలో ప్రాజెక్టులు ఉన్నా పనికిరాకుండా, ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగ్ పడకుండా ఉన్నాయని అన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉంటుందా అని అన్నారు. పదేళ్ల పాటు చేయాల్సిన అరచకాలన్నీచేసి ఇప్పుడు కాంగ్రెస్ మంచి పనులు చేస్తుంటే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.



## అసెంబ్లీలో బీఆర్ఎస్ గొంతు నొక్కారు

మొదటి పేజీ తరువాయి...

విమర్శించారు. రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు.. నియంతృత్వ పాలన అని ఎద్దేవా చేశారు. ఇంత అధ్వాన్నంగా సభ ఎప్పుడూ జరగలేదని అక్బరుద్దీన్ కూడా అన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ మిత్రపక్షమని చెబుతున్న ఎంఐఎం కూడా కాంగ్రెస్ తీరును తప్పుబట్టిందని తెలిపారు. రేవంత్ సభా నాయకుడిగా కాకుండా అటవిక రాజులా వ్యవహరించారని అన్నారు. సీఎం ఇష్టారాజ్యంగా సభను తప్పుడు దోవ పట్టించారని విమర్శించారు. ఏ చర్చపై కూడా పూర్తిగా మాట్లాడనివ్వేదని అన్నారు. హావిరీలను అమలు చేయడమే లక్ష్యంగా తాము మాట్లాడామని తెలిపారు. రాష్ట్ర బ్జడెట్‌లో ఆరు గ్యారంటీలు, 420 హావిరీల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 8 నెలల్కెనా వంద రోజుల్లో అమలుచేస్తామన్న హావిరీలు నెరవేర్చలేదని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అబద్దాలు చెప్పారని అన్నారు.తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎక్కడ్కెనా ఉద్యోగాలు భర్తీ చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులను ఎంపిక చేస్తే.. ఈ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఒప్పందంలో వ్యవసాయ మోటార్లకు మినహాయింపు ఉందని అన్నారు. ఆ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తొక్కిపెట్టి తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అబద్దాల్లో రేవంత్ రెడ్డికి గిన్నిస్ బుక్ రికార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు.



## దళితబంధు దారి మళ్లితే చర్యలు

మొదటి పేజీ తరువాయి...

చెప్పారు. దళిత బంధు కింద మంజూరైనవి లబ్దిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మళ్లాయా..? అనేది అధికారులు గుర్తించాలన్నారు. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా? అనేది తేల్చాలని సూచించారు. వాటన్నిటిని వారంలోగా గుర్తించి తిరిగి లబ్దిదారులకు అందించేందుకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దళిత బందు కింద మంజూరైన యూనిట్లను అమ్మడం, బదిలీ చేయడం నేరమని చెప్పారు. మేకలు, గొర్రెలు ఎందుకు చనిపోయాయని డిప్యూటీ సీఎం లబ్దిదా రులను ప్రశ్నించారు. వాటికి బీమా ఇప్పించారా..? అని అడిగారు. బర్రెలు, ఆవులు ఏమయ్యాయి..? వాటిని ఎక్కడ అమ్ముకున్నారని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పనులలో ఉప యోగించాలని అధికారులకు సూచించారు. జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అధికారులు అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలన్నారు.

## మూడు నెలల్లోగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పూర్తి

మొదటి పేజీ తరువాయి...

తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్‌లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపాలిటీ లు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార పక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులకు తక్షణమే శిక్షణ చేపట్టాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమైన కార్యాచరణను వెంటనే చేపట్టాలని, జిల్లా కలెక్టర్‌లు ఈ పక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల్లో అత్యంత విలువైన భూములు ఉన్నాయని ఈ జిల్లాల్లో లే అవుట్ల క్రమబద్ధీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని పట్టణ, గ్రావిరీణ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వారి ఆస్తులకు చట్టపరమైన గుర్తింపుతో సహా ఆమోదించిన లే అవుట్ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఆమోదించిన లేఅవుట్ యజమానులు, ఇంటి నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి సహాయపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## కేదార్‌నాథ్ యాత్ర నిలిపివేత

మొదటి పేజీ తరువాయి...

పడుతున్నారు.వీరిని కాపాడేందుకు రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ఆర్మీ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. ఇప్పటి వరకు మూడు వేల మందిని రక్షించాయి. గల్లంతైన వారికోసం హెలికాప్టర్లు, డ్రోన్లతో సహాయక బృందాలు గాలిస్తున్నాయి. హరిద్వార్, తెహ్రీ, డెహ్రాడూన్, చమోలీ జిల్లాల్లో ఆకస్మిక వరదలు పోటెత్తాయి. మరో పక్క రోహిణి కాటేజిలో పలువురు తెలుగు యాత్రికులు సహాయం కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కోరారు. ఆహారం, నీరు దొరక్క ఇబ్బందులు పడుతున్నామని తమకు సహాయం అందించాలన్నారు. దీనిపై వెంటనే స్పందించిన బండి సంజయ్.. ఉత్తరాఖండ్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు. వారిని సురక్షితంగా బయటకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని జిల్లా కలెక్టర్ ఆయనకు తెలిపారు.

## తెలంగాణలో పలువురు ఐఏఎస్‌ల బదిలీ

మొదటి పేజీ తరువాయి...

అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ డిప్యూటీ సెక్రటరీగా మార్చారు. ఈమె ఇప్పటి వరకు సూర్యాపేట అడిషనల్ కలెక్టర్‌గా ఉన్నారు. చంద్రశేఖర రెడ్డిని హాకా ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఆయన సహకార శాఖలో జాయింట్ రిజిస్ట్రార్‌గా ఉన్నారు. శ్రీనివాస్ రెడ్డిని మార్క్‌ఫెడ్ ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఈయన వరంగల్ వాణిజ్య పన్నుల విభాగం కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

### ఇజ్రాయిల్‌లో భారతీయులు అప్రమత్తంగా ఉండాలి

### హెచ్చరికలు చేసిన భారత ప్రభుత్వం

టెల్‌అవీవ్, ఆగస్ట్ 2 (ప్రభాత ఉదయం): పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పలు విమానయాన సంస్థలు తమ సర్వీసులను రద్దు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులకు మన రాయబార కార్యాలయం తాజా అడ్వైజరీ జారీ చేసింది. అప్రమత్తంగా ఉంటూ భద్రతా నియమాలను పాటించాలని సూచించింది. భారత పౌరుల ప్రయాణాలకు సంబంధించి లెబనాన్‌లోని భారత రాయబార కార్యాలయం అడ్వైజరీ జారీచేసిన మరుసటి రోజు ఇజ్రాయెల్‌లోని కార్యాలయం మన పౌరులను అప్రమత్తం చేసింది. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులు జాగ్రత్తగా వ్యవహరించండి. దేశంలో అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండండి. సురక్షిత ప్రదేశాలకు దగ్గర్లో ఉండండి. పరిస్థితులను ఎప్పటికప్పుడు సవిరీక్షిస్తున్నాం. మన దేశ పౌరుల భద్రతకు సంబంధించి ఇజ్రాయెల్ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నాం అని ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం వెల్లడిరచింది. ఇంగ్లిష్, హిందీ, తెలుగు, కన్నడ భాషల్లోనూ అడ్వైజరీ జారీ చేసింది. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన నంబర్లను పోస్టు చేసింది. హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా గత మంగళవారం ఇరాన్‌లో హత్యకు గురికావడం, మరోవైపు హమాస్ సైనిక విభాగాధిపతి మహమ్మద్ డెయిఫ్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. ఇక, లెబనాన్‌లోని హెజ్‌బొల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మృతిచెందినట్లు వెల్లడ్కెంది. ఈ వరుస పరిణమాలతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే ఎయిరిండియా కూడా ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులను నిలిపివేసింది.

## అంతర్జాతీయ ఆహార భద్రత కోసం

# భారత్ పరిష్కార మార్గాలు

మొదటి పేజీ తరువాయి...

ఆహార భద్రతకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీలో నిర్వహిస్తున్న 32వ వ్యవసాయ ఆర్థికవేత్తల అంతర్జాతీయ సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించారు. గత 10 ఏళ్లలో 1900 రకాల ఆహార వంగడాలను భారతీయ వ్యవసాయ శాస్త్రవేత్తలు సృష్టించారని ప్రశంసించారు. ఢిల్లీలో 32వ వ్యవసాయ ఆర్థికవేత్తల అంతర్జాతీయ సదస్సును ప్రారంభించారు ప్రధాని మోదీ. 65ఏళ్ల తర్వాత భారత్‌లో అగ్రికల్చర్ గ్లోబల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిలకడైన వ్యవసాయ ఆహార వ్యవస్థల అజెండాగా సదస్సును ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ ఆహార భద్రత కోసం భారత్ పరిష్కారాలు రూపొందించే పనిలో భారత్ ఉందని ప్రధాని మోదీ అన్నారు. భారత ఆర్థిక విధానాలకు వ్యవసాయం కీలకమని ప్రకటించారు. భారత ఆహార భద్రతకు చిన్న రైతులే బలమేనని ప్రధాని అన్నారు. 65 ఏళ్ల తర్వాత భారత్‌లో ఈ సదస్సు జరగడం ఆనందంగా ఉందన్నారు. భారతదేశంలో నేటికి కూడా ఆరు రుతువులు దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రూపొందిస్తామని వ్యవసాయ ఆర్థికవేత్తలకు ప్రధాని మోదీ వివరించారు. భారతదేశంలో 15 వ్యవసాయ వాతావరణ మండళ్లు ఉన్నాయని, ఇవి వేటికి అవే ప్రత్యేకమైనవి తెలిపారు. పాలు, సుగంధ ద్రవ్యాలు, పప్పు ధాన్యాల్లో భారతదేశం మిగులు దేశమని ప్రధాని తెలిపారు. భారతదేశం ఎంత పురాతనమైనదో ఇక్కడి వ్యవసాయ సంప్రదాయమూ అంతే పాతదని ప్రధాని తెలిపారు. భారతదేశ వ్యవసాయ సంప్రదాయంలో విజ్ఞానం, తర్కం ఇమిడి ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం సేంద్రీయ వ్యవసాయానికి కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మోదీ అన్నారు. వ్యవసాయ రంగానికి ఎన్నో ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు మోదీ తెలిపారు. గత 10 ఏళ్లలో 1900 కొత్త వంగడాలను భారతీయ వ్యవసాయ శాస్త్రవేత్తలు సృష్టించారని ప్రశంసించారు. వ్యవసాయ పరిశోధన సంస్థలు, యూనివర్సిటీల మధ్య అనుసంధానాన్ని మరింత పెంచేందుకు ఈ సదస్సును నిర్వహిస్తున్నారు.



### రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం

# మొదటి నుంచి పోరాడిన మాదిగ సూరీలు

బుద్వేల్, ఆగస్టు3(ప్రభాత ఉదయం): ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించి షెడ్యూల్డ్ కులాలలోని 59 ఉపకులాలకు సమానంగా పంచాలనే డిమాండ్ తో 1994లో మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఏర్పాటైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (దండోరా) ఉద్యమంలో రాజేంద్రనగర్ సర్కిల్ లో మొదటి నుంచి పాల్గొన్న వారిలో కొందరి పేర్లను చెప్పుకోక తప్పదు. వారే హైదర్ గూడ కు చెందిన వనం నరసింహా మాదిగ , రాజేంద్రనగర్ చెందిన క్యాసారం శంకర్ రావు మాదిగ, బుద్వేల్ కు చెందిన పోతరాజు యాదయ్య మాదిగ , గుంటి సురేష్ మాదిగ, హైదర్ గూడ కు చెందిన సోమవారం రాజ్ కుమార్ మాదిగ లు. వీరే కాక మొదటి నుంచి ఉద్యమానికి అండగా నిలుస్తూ పోరాడిన వారిలో గగన్ పహాడ్ కు చెందిన తలారి అశోక్ మాదిగ, జె. నర్సింహ మాదిగ, తలారి శ్రీ రాములు మాదిగ , జోగి శేఖర్ మాదిగ, బుద్వేల్ కు చెందిన ననా గారి రామచందర్ మాదిగ , జాన్ ప్రవీణ్ మాదిగ లు కూడా ఉన్నారని చెప్పవచ్చు. పైన పేర్కొన్న వారు ముందు వరుసలో నిలబడి పోరాడగా వీరికి వెన్నుదన్నుగా అనేకమంది మాదిగ, మాదిగ ఉపకులాల బిడ్డలు ఉద్యమంలో పాలుపంచుకున్నారు.


వనం నర్సింహ మాదిగ


క్యాసారం శంకర్ రావు మాదిగ


పోతురాజు యాదయ్య మాదిగ


గుంటి సురేష్ మాదిగ


సోమారం రాజ్ కుమార్ మాదిగ

**జైలు కెళ్లినా మాదిగ బిడ్డలు :**

ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ సాధన కోసం జరిగిన పోరాటంలో గగన్ పహాడ్ కు చెందిన తలారి అశోక్, తలారి శ్రీరాములు , జే. నర్సింహ లు జైలుకు కూడా వెళ్లారు. తలారి అశోక్ ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి మొదటి నుంచి ఎంతో అండగా నిలబడ్డారు.

**మంద కృష్ణ మాదిగకు బాడీగార్డ్ గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని గ్రామాలు వెంట ఉన్న గుంటి సురేష్ మాదిగ :**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం సాగిన ఉద్యమంలో మందకృష్ణ మాదిగ వెంట బాడీగార్డ్ గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని గ్రామాలలో గుంటి సురేష్ పాల్గొన్నారు.

**30 సంవత్సరాలు గా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో....**

హైదర్ గూడ కు చెందిన వనం నరసింహ మాదిగ, రాజేంద్రనగర్ కు చెందిన కె. శంకర్ రావు మాదిగ లు 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ పోరాట ఉద్యమంలో పూర్తి స్థాయి లో పాల్గొన్నారు . బుద్వేల్ కు చెందిన పోతురాజు యాదయ్య మాదిగ ఉద్యోగం చేస్తూనే మాదిగ ఉద్యోగుల సంఘానికి రాష్ట్రస్థాయి నాయకులుగా పనిచేస్తూ, ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి వెన్నుదన్నుగా ఈనాటి వరకు అండగా నిలుస్తూనే ఉన్నారు. ఉద్యమంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ నమ్మిన సిద్ధాంతం కోసం మడమ తిప్పని వారిలో క్యాసారం శంకర్ రావు మాదిగ ఒకరని చెప్పవచ్చు.

**కలిసి వచ్చిన అనేకమంది మాదిగ సోదరులు :**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం సాగిన ఉద్యమంలో ఆ తర్వాత కాలంలో రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన అనేకమంది మాదిగ, మాదిగ ఉప కులాలకు చెందిన యువకులు, పెద్దలు, మహిళలు కలసి నడిచారు. వారి పేర్లు రాయాలంటే పేజీ నిండిపోతుంది. ఏది ఏమైనప్పటికీ సుప్రీంకోర్టులో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా రావడం మాదిగ జాతి విజయం అని చెప్పవచ్చు.


వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలసి వినతి పత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

బుద్వేల్, ఆగస్టు3(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి నిధులు ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను సచివాలయంలోని ఆయన చాంబర్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని గండిపేట్, శంషాబాద్, రాజేంద్రనగర్ మండలాలలో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. దానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ తెలిపారు.


## ఎస్సీ రిజర్వేషన్లను ఏ బీ సీ డీలుగా వర్గీకరణ చేయవచ్చు అని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం సంతోషకరం: తలారి అశోక్



బుద్వేల్, ఆగస్టు3(ప్రభాత ఉదయం): ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీ లుగా వర్గీకరించుకోవచ్చు అంటూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం సంతోషకరమని దళిత నాయకుడు తలారి అశోక్ అన్నారు. 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ చేస్తున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంలో తమకు కూడా పాత్ర ఉందన్నారు. ఈ ఉద్యమంలో జైలుకు కూడా వెళ్లడం జరిగిందన్నారు. ఉద్యమ ప్రారంభ రోజులలో గగన్ పహాడ్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు కృపాకర్ మాదిగ, మేరీ మాదిగ , ధనలక్ష్మి , రావు గల్ల బాబు మాదిగ, వరలక్ష్మి లతో పాటు రాజేంద్రనగర్ కు చెందిన వనం నరసింహ మాదిగ , క్యాసారం శంకర్ రావు మాదిగ , పోతురాజు యాదయ్య మాదిగ, గుంటి సురేష్ మాదిగ ల ఆధ్వర్యంలో డప్పు కళాకారుల తో కలసి ఇంటింటికి వెళ్లి ఎస్సీ రిజర్వేషన్ల పై చైతన్యం చేయడం జరిగిందని గుర్తు చేసుకున్నారు.

**రిజర్వేషన్ల వర్గీకరణ కోసమే బీజేపీలో చేరా...**

ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ రిజర్వేషన్లకు అనుకూలంగా మాట్లాడడంతో తాను బీజేపీ లో చేరానని తలారి అశోక్ తెలిపారు. తాను పక్క కాంగ్రెస్ వాదినని అయినా జాతి కోసం, మాదిగ జాతి ప్రజలకు మేలు జరుగుతుందని నమ్మి ..మంద కృష్ణ మాదిగ పిలుపుతో బీజేపీ లో చేరి ఆ పార్టీకి మద్దతు పలకడం జరిగిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా చేసుకోవచ్చని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వడం సంతోషకరమన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వల్ల షెడ్యూల్డ్ కులాలలోని ఏ వర్గానికి కూడా అన్యాయం జరగదన్నారు. ఎస్సీలలోని 59 ఉపకులాలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు.



### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

## అందజేసిన ప్రకాష్ గౌడ్

శంషాబాద్, ఆగస్టు 3( ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు శని వారం అందజేశారు. కవ్వగూడ మాజీ సర్పంచ్ దేవరకొండ రమేష్ యాదవ్ సమక్షంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శంషాబాద్ మండలంలోని 20 మందికి మంజూరి అయిన ఐదు లక్షల 5 వేల 500 రూపాయల విలువ గల చెక్ లని లబ్ధిదారులకు అందించారు. పేదల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్య శ్రీ లో మరిన్ని రకాల చికిత్సలు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం అని నిరూపిచారన్నారు . ఈ కార్యక్రమం లో కోడిగంటి చంద్ర రెడ్డి,గణేష్ గుప్తా,నిరటి రాజు ముదిరాజ్. సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి. చౌదర్ గూడ కటికల రాజు,కవ్వ గూడ మాజీ సర్పంచ్ దేవరకొండ రమేష్ యాదవ్.కాచారం రామ్ గోపాల్ లబ్ధిదారులు పాల్గొన్నారు



## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

### ఉపాధ్యాయులను సన్మానిస్తున్న రమేష్ రెడ్డి

రాజేంద్రనగర్,ఆగష్టు 03(ప్రభాత ఉదయం)రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 13 సంవత్సరాలు విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు జంగయ్య, ప్రదీపలను నవయువ యూత్ క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిత విద్యార్థులు వారు ఇరువురిని శాలువాతో ఘనంగా శనివారం సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అనిత మాట్లాడుతూ ... ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ,అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు.క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి మాట్లాడుతూ..ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విద్యార్థులను ఉన్నత విద్యవంతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరవలేనిదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ

## అందుబాటులో ఉంటా

### శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, ఆగస్టు 3 (ప్రభాత ఉదయం) ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు నియోజకవర్గ స్థాయిలో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ కాలనీలో స్థానిక కాలనీ సభ్యులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉందని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి గడపకు వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీలో అభివృధి పనులను సంబంధిత అధికారులతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, విష్ణు, బాలకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, పృథ్వి, విజయ్ కుమార్, రవి చందర్, కృష్ణ రెడ్డి, సతీష్, రమణారెడ్డి, రంగారావు, మున్న, మోహన్, సుమన్, నియోజకవర్గ యువ యల ఉదయ్ కిరణ్, వెంకటేష్ యాదవ్, సాయి యాదవ్, షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు.


రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో సమావేశం అయిన డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్

## విజయవంతం చేద్దాం

### ఈ నెల 5 నుంచి స్వచ్ఛదనం-పచ్చదనం

### రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్

రాజేంద్రనగర్,ఆగస్టు 03(ప్రభాత ఉదయం) ఈ నెల 5 నుంచి 9 వరకు నిర్వహించనున్న 'స్వచ్ఛదనం- పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ పిలుపునిచ్చారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ఆదేశాల మేరకు శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ సెక్షన్ హెడ్‌లు,వార్డు స్థాయి నోడల్ టీమ్‌తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ... పారిశుధ్యం,పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం 'స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణకు అన్ని విభాగాల అధికారులతో కలిసి బృందాలను ఏర్పాటు చేశామని వివరించారు.ఈ బృందాలు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ మేరకు కార్యక్రమాలు అమలయ్యేలా పనిచేస్తారని కమిషనర్ పేర్కొన్నారు.ఇంటింటికి తిరుగుతూ ఉపయోగకరమైన మొకలను పంపిణీ చేయాలని సూచించారు.ప్రభుత్వం ఒకో రోజు ఒకో వినూత్న కార్యక్రమాన్ని నిర్దేశించిన నేపథ్యంలో ఆయా రోజుల్లో సంబంధిత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 5న 'మన బాధ్యత' కార్యక్రమం పేరిట ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలతోపాటు ఇతర ప్రజా సంచార ప్రాంతాల్లో ప్రజలు, అధికారుల భాగస్వామ్యంతో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.6న 'నీళ్లు పట్టేద్దాం.. నీటిని కాపాడుదాం' కార్యక్రమం పేరిట ట్యాంకులను శుభ్రం,మొక్కలు నాటాలని అధికార బృందానికి సూచించారు.7న 'సరిచేద్దాం' కార్యక్రమం పేరిట మురుగు కాలువల్లోని పూడికతీత పనులు చేపట్టడం,రహదారుల మధ్య ఏర్పడిన గుంటలను పూడ్చడం జరుగుతుందన్నారు.8న 'ఆరోగ్యమే మహాభాగ్యం' పేరిట జ్వర సర్వే చేపడతామని, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని వివరించారు.9న 'స్వచ్ఛ కార్యాలయం,నివాసం-అందరికీ స్వాగతం' పేరిట శిథిల భవనాలు, కార్యాలయాలను కూల్చివేత, ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో వివిధ విభాగాల ఏఈ,ఎంటమాలజీ బృందం,డిపిఓ,యుసిడిబృందం,యుబిడి బృందం,ఏఎంసి -రెవెన్యూ టాక్స్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ, ఉద్యాన విద్యార్థులు అమెరికా లోని ఆబర్న్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను

## అభ్యసించడానికి ఫెలోషిప్‌ను అందిస్తోన్న తెలంగాణ ప్రభుత్వం

బుద్వేల్, ఆగస్టు3(ప్రభాత ఉదయం): అమెరికాలోని ఆబర్న్ యూనివర్సిటీలో పీజి డిగ్రీ కోర్సును పూర్తి చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం నుంచి ఎంపికైన విద్యార్థులు శనివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను సచివాలయంలో కలిసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇన్చార్జి ఉపకులపతి ఎం. రఘునందన్ రావు, రిజిస్ట్రార్ డా. రఘురామి రెడ్డి, విస్తరణ సంచాలకులు డాక్టర్ జమునారాణి తో పాటు ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి నీరజ ప్రభాకర్, రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, డీన్ డాక్టర్ ఎం. రాజశేఖర్, అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల విద్యార్థులలో మానవ వనరుల అభివృద్ధి కోసం ప్రపంచంలో ఉత్తమ ల్యాబోరేటరీస్ లో పని అనుభవం పొందేందుకు ఈ ఓవర్సీస్ ఫెలోషిప్ ను అందిస్తోంది. పైలట్ ప్రాతిపదికన వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యా లయాల నుంచి ఇద్దరి చొప్పున ఆర్థిక సహా యం అందిస్తుంది. ఒక్కో విద్యార్థికి రూ. 55.50 లక్షల రూపాయల చొప్పున నలుగురు విద్యార్థులకు రూ. 2.22 కోట్లను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ ఓవర్సీస్ ఫెలోషిప్ ను 2023- 24, 2024 - 25, 2025 - 26 విద్యా సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేయనున్న విద్యార్థులకు అందించనుంది. అలాగే ఆబర్న్ విశ్వవిద్యాలయంలో పీజీ కోర్సును అభ్యసించాలనుకున్న విద్యార్థులకు ఈ ఆర్థిక సహాయం అందనుంది. అమెరికా స్టడీ వీసాను పొందడానికి, ఇతర సహాయం అందించడానికి ప్రభుత్వం తోడ్పాటు అందించనుంది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి ఎంపిక చేయబడిన మొదటి బ్యాచ్ విద్యార్థులు. ఐశ్వర్య గోలి (ఎం.ఎస్ ఇన్ క్రాఫ్ సాయిల్ అండ్ ఎన్విరాన్మెంటల్ సైన్స్), ప్రవళిక బోయిని (ఎం.ఎస్ ఇన్ బయో సిస్టమ్ ఇంజనీరింగ్) లో అలభామాలోని ఆబర్న్ విశ్వవిద్యాలయంలో పీజీ కోర్సును అభ్యసిం చనున్నారు. అలాగే శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం నుంచి ఎంపికైన నిదా బేగం (ఎం.ఎస్ ఇన్ హార్టికల్చర్), మూల పావని ( ఎం.ఎస్ ఇన్ హార్టికల్చర్) లు ఉన్నారు.


వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు, ఉన్నతాధికారులు

# కూకట్‌పల్లి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తా



## సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు.... అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, ఆగస్టు 3 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోనని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ మేరకు శనివారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ సబిహ గౌసుద్దీన్ తో పాటు మున్సిపల్, జలమండలి, ఇరిగేషన్ విభాగాల అధికారులతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్ర నిర్వహించించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని సమస్యలు తెలుసు కున్నారు. ఇందులో భాగంగా డివిజన్లోని యూసఫ్ నగర్, సబ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్లో పర్యటించి స్థానికులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులను అడిగి ప్రజా సమస్యలను తెలుసు కున్నారు. ప్రజలు సమస్యలతో అల్లాడిపోతున్న అధికారులు మాత్రం పట్టించుకోవట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూసఫ్ నగర్, సబ్దార్ నగరాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లడం, రోడ్లు సరిగా లేకపోవడం, సమయానికి త్రాగు నీరు రాకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. రాజీవ్ గాంధీ నగర్ లో వర్షాలు వచ్చినప్పుడు డ్రైనేజీలు పొంగి పొర్లడం ఇళ్లలోకి మురుగునీరు వర్షపునీరు వచ్చి చేరడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాజీవ్ గాంధీ నగర్ నుండి మైసమ్మ చెరువుకు అనుసంధానంగా పైప్ లైన్ ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. పైప్ లైన్ నిర్మాణంతో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. అధికారుల పనులకు స్థానికులు అడ్డుపడరాదని, లింక్ రోడ్ల నిర్మాణం కోసం స్థలం వదిలి పైప్ లైన్ నిర్మాణం పూర్తి చేయాలని మరియు రాజీవ్ గాంధీ నగర్, సబ్దార్ నగర్ లల్లో కరెంటు పోల్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ అధికారులు లక్ష్మి నారాయణ, ప్రకాష్, రంజిత్, భాస్కర్ మరియు నాయకులు గౌసుద్దీన్, ఐలయ్య, వీరారెడ్డి, దుర్గ, రమేష్, సంపత్ రెడ్డి, రియాజ్, హమీద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## వయనాడు వరద బాధితులకు అండగా ఉందాం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 3(ప్రభాత ఉదయం)కేరళ రాష్ట్రంలోని వయనాడు జిల్లాలో ఏర్పడిన విపరీత వరదలు విరిగిపడిన కొండ చర్యల వల్ల 300 మంది మరణించారని అక్కడి బాధితులకు ప్రజలు అండగా ఉండాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ అన్నారు. కేరళ వరద బాధితుల అండగా శనివారం ధరూర్ మండల కేంద్రంలో ప్రజల నుండి విరాళాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని వయనాడులో భారీ వర్షాలు ఆకస్మిక వరదలతో కొండచరియలు విరిగిపడి దాదాపు 300 మందికి పైగా పేద ప్రజలు మరణించారని వందలాది మంది గాయపడ్డారని అన్నారు. ప్రాణ నష్టం తో పాటు విపరీతమైన ఆస్తి నష్టం జరిగిందని నిరాశ్రయులైన పేదల కోసం అక్కడి ప్రజా ప్రభుత్వం అనేక సహాయక చర్యలు చేపట్టిందని అన్నారు. ఈ ఆపద సమయంలో కేరళ ప్రజలకు అండగ దేశవ్యాప్తంగా ప్రజలు సహాయ సహకారాలు అందిస్తున్నారని మనం కూడా మన వంతు వీలైనంత సహకారం అందించాలని ప్రజలను కోరారు. వసుదైక కుటుంబ భావనతో ప్రజలందరూ ఐక్యమత్యంగా ఉండి కష్టాలలో ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని అన్నారు. మనం పంపే ప్రతి రూపాయి అక్కడి పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. దేశంలోనే అన్ని రంగాలలో కేరళ ప్రభుత్వాన్ని అగ్రగామిగా నిలిపిన అక్కడి సర్కారుకు ఇటువంటి విపత్తు సమయంలో అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ధరూర్ మండల కేంద్రంలో ప్రజల నుండి మొత్తం 4573 రూపాయలు వసూలు అయిందని ఈ మొత్తాన్ని కేరళ ప్రజ ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. కేరళ రాష్ట్ర వరద బాధితులకు అండగా ఆర్థిక సహాయం అందించిన ధరూర్ మండల ప్రజలకు సిపిఎం పార్టీ మండల కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరము ఆర్థిక సాయాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహకు అందించారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దేవదాసు, మేకల నరసింహులు, ప్రవీణ్, తిమ్మప్ప, ఆంజనేయులు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన గాడ్స్‌ఆన్ వారియర్స్ విద్యార్థులు

కొత్తకోట ,ఆగస్టు3(ప్రభాత ఉదయం)ఈనెల 4,5, తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం గాజువాకలో అగ్ని కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న మూడవ జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటున్నారు ఈ విద్యార్థులు గాడ్స ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే డు ఇండియా లో శిక్షణ తీసుకుంటున్నట్లు ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు . విద్యార్థులు కే దుర్గాప్రసాద్ చారి ఏం విజయ్ కుమార్ ఆర్ తరుణ్ కుమ్మితే కథావి భాగంలో పాల్గొంటున్నారు. ఈ ఛాంపియన్ షిప్ కి మాస్టర్ అండ్ ఇంచార్జ్ ఎండి ఇంతియాజ్ ఆధ్వర్యంలో పాల్గొంటుంది ఈ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించిన గాడ్స ఆన్ వారియర్స్ మాస్టర్స్ జఫర్ సాదిక్ జి హరీష్ యాదవ్ బి కురుమూర్తి యాదవ్ అంజి జి పరమేష్ శివరాజ్ అరవింద చారి ను విద్యార్థులను అభినందించారు.



## శ్రీశైలంలో పర్యాటకుల సందడి

### ప్రాజెక్ట్ అందాలు వీక్షించేందుకు భారీగా రాక

శ్రీశైలం, ఆగస్టు3(ప్రభాత ఉదయం) శ్రీశైలం జలాశయం పదిగేట్లను ఎత్తడంతో ఆనకట్టకు సందర్శకుల తాకిడి పెరిగింది. వారంతం కావడంతో శనివారం తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చారు. ఆనకట్ట వద్దకు చేరుకుని శ్రీశైలం జలాశయం రేడియల్ క్రస్ట్‌గేట్ల నుంచి పరుగులు తీస్తున్న కృష్ణమ్మ పరవళ్లను చూస్తూ ఉత్సాహంగా గడిపారు. దీంతో జలాశయం పరిసర మార్గాల్లో వాహనాలు బారులు తీరాయి. తొలుత శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు, సందర్శకులు ఆ తర్వాత జలాశయం వద్దకు చేరుకుని కృష్ణమ్మ అందాలను వీక్షించారు. దీంతో ఆనకట్టకు ఇరువైపులా వాహనాలు భారీగా రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడిరది. లింగాల గట్టు ప్రాంతంలో చేపల విక్రయాలు చేస్తుండటంతో ట్రాఫిక్ మరింతగా పెరిగింది. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేపలు పట్టడంపై నిషేధం ఉన్నా.. లింగాల గట్టు ప్రాంతంలో అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చేపల విక్రయాలు నిషేధిస్తే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని వాహనదారులు, ప్రయాణికులు చెబుతున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో శ్రీశైలం జలాశయం 10 క్రస్ట్ గేట్ల ద్వారా 4,64,740 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## వెనుకబడ్డ వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం నిర్వహించిన మాజీ జెడ్పి చైర్ పర్సన్ గద్వాల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరితా తిరుపతయ్య గద్వాల మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్



గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 3(ప్రభాత ఉదయం) ఎస్ సి వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య తెలిపారు. శనివారం జిల్లా కేంద్రం లోని అంబెడ్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ చైర్మన్ కేశవ్ , సరితా తిరుపతయ్య అద్వర్యం లో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... దేశం లో పది సంవత్సరాలుగా ఎస్ సి వర్గీకరణకు బిజెపి అడ్డుపడిందని , బిజెపి ఎస్సీ లకు ఎలాంటి లబ్ది చేకూర్చలేదని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అద్వర్యం లోనే బట్టు విక్రమార్క, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ లు సుప్రీం కోర్ట్ లో తీర్పు అనుకూలంగా రావడానికి ప్రయత్నం చేసారని ఆమె తెలిపారు. అణగారిన వర్గాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని, సుప్రీమ్ కోర్టు తీర్పు వెలువడిన వెంటనే అసెంబ్లీ లో ఎస్ సి వర్గీకరణ రాష్ట్రం లో చేపడుతామని సి ఎం హామీ ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. తెలంగాణ లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందరికి దక్కే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇసాక్, మధుసూధన్ బాబు లక్ష్మిదేవి చిన్న తిమ్మోజీ, ఆనంద్, సురేష్, వెంకట్రాంరెడ్డి, జయమ్మ కోటేష్, రంజిత్, టీఎన్ఆర్ జగదీష్, ఎల్లప్ప, దినేష్, తిరుమల్ కొండపల్లి, రాజశేఖర్ రెడ్డి పెద్దపల్లి, రఘురెడ్డి, మహేశ్, రామకృష్ణ, రామకృష్ణ పేదొడ్డి, కుర్వ శ్రీను, నాగరాజు, భాస్కర్ రెడ్డి, మరియు పట్టణ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడేది భారతీయ జనతా పార్టీ

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు.



కూకట్‌పల్లి, ఆగస్టు 3 (ప్రభాత ఉదయం) అణగారిన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి సహకరించేది కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే అని వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం అనేక సమావేశాలు కేసులు పోరాటాలు చేయగా మొన్న ఆగస్టు 1'వ తేదీన సుప్రీంకోర్టులో వర్గీకరణకు సానుకూలంగా తీర్పు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు కూకట్ పల్లి దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఇంత జటిలమైనటువంటి సమస్యను న్యాయపరంగా పరిష్కరించి ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా వర్గీకరణకు మద్దతు ఇచ్చినందుకు ప్రధాని నరేంద్ర మోడీ కి మరియు ఈ యొక్క సుదీర్ఘ పోరాటాన్ని ముందండి నడిపించినటువంటి మందకృష్ణ మాదిగ కి ధన్యవాదాలు తెలియజేస్తూ బాలానగర్ చౌరస్తాలో వీరి చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఆహ్వానించారు. బాలానగర్ చౌరస్తాలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ప్రధాని మోడీ మరియు మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ వారి యొక్క అభ్యున్నతిగా సహకరించేటువంటి ప్రభుత్వం కేవలం బిజెపి మాత్రమే అని తెలియజేస్తూ, భారత రాజ్యాంగాన్ని సంరక్షిస్తూ, గౌరవిస్తూ, సంపూర్ణంగా అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వం కేవలం బిజెపి మాత్రమేనని సబ్కా సాత్ , సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మరియు సబ్కా ప్రయాస్ అంటూ భారత ప్రధాని నరేంద్ర మోడీ, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ అమలు చేస్తున్నారని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, దళిత మోర్చా నాయకులు, మహిళా నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.